క్లుప్తంగా

ఆల్‌ఖైర్ మైనార్టీ కార్యాలయం ప్రారంభం

మానవపాడు: కులమతాలకు అతీతంగా నిరుపేదలకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఆల్‌ఖైర్ కార్యాలయం ప్రారంభం కావడం సంతోషకారమని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆల్ ఖైర్ మైనార్టీ కార్యాలయం ఎమ్మెల్యే విజేయుడుతో కలిసి ప్రారంభించారు. ముస్లిం కుటుంబాలతో పాటు అన్ని కులాలను ఆదుకోవడమే లక్ష్యంగా కమిటీ ఏర్పాటు చేయడం సంతోషమని, ప్రతి ఒక్కరూ సోదరాభావంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ముతవల్లి మహబూబ్‌బాషా, సొసైటీ అధ్యక్షుడు అన్వర్, దామోదర్‌రెడ్డి, గొల్ల వెంకట్రాముడు, మురళీధర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, డాక్టర్ హుస్సేన్, సాయిబాబా, మల్లికార్జున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రఘురెడ్డి పాల్గొన్నారు.

మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



గద్వాల అర్బన్: రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ఉబెదుల్లా కొత్వాల్‌ను ఆదివారం ఆయన కార్యాలయలో జిల్లా మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన పూలమాల, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని మైనార్టీల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు జిల్లా మైనార్టీ సబ్ ప్లాన్ చైర్మన్ అతిఖుర్ రహ్మాన్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చాంద్, మాలిమ్, నస్రుల్లా ఉన్నారు.

పాదయాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



ఎర్రవల్లిచౌరస్తా: ఎంపీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని వట్టెంలో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ చేపట్టిన పాదయాత్రకు ఉమ్మడి ఇటిక్యాల మండలానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో మండల అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, రుక్మాందర్‌రెడ్డి, అధిక సంఖ్యలో వాహనాల ద్వారా పాదయాత్రకు తరలి వెళ్లారు.

విజయ సంకల్ప సమ్మేళనం విజయవంతం చేద్దాం



అయిజ: ఈనెల 12న హైదరాబాద్ లాల్‌బహదూర్ స్టేడియంలో అమిత్‌షా పాల్గొనే విజయ సంకల్ప సమ్మేళనం విజయవంతం చేద్దామని బీజేపీ అలంపూర్ అసెంబ్లీ కన్వీనర్ మెడికల్ తిరుమలరెడ్డి అన్నా రు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం పట్టణ అధ్యక్షుడు నరసింహయ్యశెట్టి కార్యకర్తల సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు జానకి రాములు, ప్రధాన కార్యదర్శులు ప్రదీప్‌కుమార్, భగత్ రెడ్డి, లక్ష్మణ ఆచారి, ఆది, షరీ ఫ్, రఘు, మల్లికార్జున్, లక్ష్మీకాంత్, బ్రహ్మయ్య ఆచారి, రాజశేఖర్ పాల్గొన్నారు.

మానవపాడు: ఈ నెల 12 జరిగే విజయసంకల్ప యాత్రకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జలగరి అశోక్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో కార్యకర్తలతో విజయసంకల్ప సమ్మేళనం సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, లక్ష్మీనారాయణ, వెంకటపతి, రవి పాల్గొన్నారు.

మసీదులకు కూలర్లు, కుర్చీల వితరణ



ఎర్రవల్లిచౌరస్తా: ఎర్రవల్లి మండల కేంద్రానికి చెందిన మహబూబ్ అలంపూర్ నియోజకవర్గంలోని 100 మసీదులకు కూలర్లు, కుర్చీలను తన సొంత ఖర్చులతో వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఎర్రవల్లి కూడలిలోని బీకేఎస్ షాపు దగ్గర దాత ఆయా మసీదుల ముస్లిం సోదరులకు వాటిని అందజేశారు. వేసవిలో ప్రార్థన సమయంలో ఉక్కపోత నుంచి ఉపశమనం పొందేందుకు వాటిని వితరణ చేసినట్లు దాత తెలిపారు. కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన ముస్లిం పెద్దలు, కులస్తులు ఉన్నారు.

వేసవి భత్యం వచ్చేనా?

- అదనపు భత్యం కోసం కూలీల ఎదురు చూపు
- పనుల దగ్గర అదనపు సౌకర్యాల జాడేలేదు
- ఇబ్బందులకు గురవుతున్న ఉపాధి కూలీలు
- పట్టించుకోని ప్రభుత్వం



యాక్తాపురంలో మట్టి పనులు చేస్తున్న ఉపాధి కూలీలు (ఫైల్)

ఎర్రవల్లిచౌరస్తా: వలసలను నిరోధించడంతో పాటు సొంతూళ్లలోనే కూలీ పనులను కల్పించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. కరోనా వల్ల లాక్‌డౌన్ సమయంలో ఎన్నో రంగాలు కుదేలైనా ఈ పథకం మాత్రం కూలీలకు ఆర్థికంగా చేయూతనిచ్చింది. వేసవిలో భానుడి భగభగలు.. కూలీల అవస్థలను గుర్తించి గతంలో వారికి అదనపు భత్యాన్ని అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. శ్రమకు తగ్గట్టుగా ఉపాధిహామీ కూలీలకు సాధారణ భత్యంతో పాటు అదనపు భత్యాన్ని చెల్లించాల్సిన ప్రభుత్వం రెండేళ్లుగా దీనిని అమలు చేయడం లేదు. దీనివల్ల నియోజకవర్గంలోని 80,344 జాబు కార్డుల్లో 1,55,652 మంది కూలీలకు ఇబ్బందులు తప్పడం లేదు. నియోజకవర్గంలో అత్యధికంగా అయిజ మండలంలో అత్యల్పంగా వడ్డేపల్లి మండలంలో జాబ్‌కార్డులు, ఉపాధి కూలీలు ఉన్నారు.

కూలీలకు అదనపు సౌకర్యాల జాడేలేదు..

ప్రస్తుతం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేస్తున్న కూలీలకు రోజువారీ కూలీగా ప్రభుత్వం రూ. 257ను అందిస్తోంది. దీనికి అదనంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని గతంలో ప్రభుత్వం అదనపు భత్యం అందించేది. రెండేళ్లుగా అమలు చేయడం లేదు. అదనపు కూలీ అందకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని కూలీలకు అదనపు సౌకర్యాలు, పని జరుగుతున్న ప్రదేశంలో నీడకోసం టెంట్లు, ప్రథమ చికిత్స సంబంధించిన కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఏర్పాటు చేసేది. కానీ వేసవి వసతుల కల్పనలో ఉపాధి పనుల దగ్గర సరైన సదుపాయాలు కల్పించకపోవడంతో కూలీలు ఎండ వేడిమిని తట్టుకోలేక ఆస్పత్రి బాట పడుతున్నట్లు పేర్కొంటున్నారు.

ఉపాధి కూలీలకు తప్పని అవస్థలు..

వేసవిలో భానుడి భగభగతో ఉపాధి కూలీలు పనులు చేయడానికి చాలా కష్టంగా మారింది. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వేసవి వసతుల కల్పన కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఉపాధి హామీ పథకంలో భాగంగా దాదాపు 150 రకాలకు పైగా పనులు చేస్తున్నారు. దీనిలో భాగంగా వ్యవసాయానికి ఉపయోగపడే పనులు అధికంగా చేస్తున్నారు.

ఆయా మండలాల వారీగా ఉపాధి కూలీలు, జాబ్ కార్డుల వివరాలు..

మండలం	గ్రామాలు	జాబ్ కార్డులు	కూలీల సంఖ్య
1.ఇటిక్యాల	35	16,438	38,186
2.మానవపాడు	16	10,727	21,933
3. ఉండవెల్లి	16	9,864	21,116
4. అలంపూర్	14	9,109	18,400
5. వడ్డేపల్లి	10	6,138	13,219
6. రాజోళి	11	10,546	23,341
7. అయిజ	28	17,522	19,457



నర్సరీలో నీరుపోసి మొక్కలను పెంచుతున్న ఉపాధి కూలీ (ఫైల్)

భూమిని చదును చేయడం, సేద్యపు కుంటలు, వర్మీ కంపోస్టు ఎరువుల తయారి, ఇంకుడు గుంతల నిర్మాణం, కిచెన్ గార్డెన్‌లు, నర్సరీలలో మొక్కల పెంపకం వంటి పనులకు ఉపాధి హామీలో ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. కానీ పనులు జరుగుతున్న ప్రదేశంలో సరైన వసతులు లేకపోవడంతో కూలీలకు కష్టాలు తప్పడం లేదని తెలుపుతున్నారు.

ఉన్నతాధికారులకు విన్నవిస్తాం..



ఉపాధిహామీ కూలీలకు వేసవిలో అందించే అదనపు భత్యం గతంలో మార్చి నుంచే అందేది. కూలీలకు మార్చి నుంచి జూన్ వరకు క్రమక్రమంగా పెరుగుతూ నాలుగు నెలల వరకు అదనపు భత్యం అందేది. ఎండ తీవ్రత అధికమైన నేపథ్యంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు జరుగుతున్న దగ్గర ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టనున్నాం. ప్రస్తుతం కూలీలు ఉపాధి పనులలో ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తాం.

– అనిల్ కుమార్, ఎంపీవో, ఇటిక్యాల

రెండేళ్లుగా అందని అదనపు భత్యం..

ప్రభుత్వం కూలీలకు అందిస్తున్న అదనపు భత్యాన్ని మార్చి నుండే అమలు చేయాల్సి ఉండగా ప్రభుత్వం నుంచి అనుమతులు రాలేదని అధికారులు సూచిస్తున్నారు. గతంలో మార్చి నుంచి 20శాతం అదనపు భత్యం ప్రారంభమై నెలనెలా పెంచుకుంటూ జూన్ నెల వరకు కూడా అదనపు భత్యాన్ని కూలీలకు అందించేవారు. ఉపాధి పనికోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజులలోగా పనులు కల్పించకపోయినా కూలీలకు ఉపాధి భృతి పొందే హక్కు ఉండేది. నిరుద్యోగ భృతి కింద మొదటి 30 రోజులకు గాను కనీసం అందించే రేటుకు 25శాతం, మిగిలిన రోజులకు 50శాతం చొప్పున చెల్లించేవారు. దీని ద్వారా పని చేసిన 15 రోజుల్లోగా వేతనం పొందే హక్కు కూడా కూలీలకు ఉండేది. ప్రస్తుతం వేసవి భత్యాన్ని అందించడం, వేసవిలో ప్రత్యేక వసతులను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తొలితరం మహిళా ఉద్యమకారిణి



గద్వాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు



అలంపూర్‌లో..

గద్వాల అర్బన్: మహిళలకు విద్యను నేర్పిన గొప్ప మహనీయురాలు సావిత్రి బాయి పూలే అని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు అతిఖుర్ రహ్మాన్ కొనియాడారు. సావిత్రి బాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాయలంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, సవారన్న, మునిస్వామి, వెంకటన్న, తిమ్మప్ప ఉన్నారు.

అలంపూర్: దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని స్వేరోస్ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ అన్నారు. అలంపూర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సావిత్రి బాయి పూలే 127వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. మహిళా విద్య వ్యాప్తి కోసం ఆమె ఎనలేని కృషి చేసిందని కొనియాడారు. కార్యక్రమం రమేష్, సునీల్, మద్దిలేటి, ప్రసాద్, ఆదాం, ఏలీయా, దావీదు, వలి, రవీందర్ ఉన్నారు.

అయిజ: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో వివిధ సంఘాల నాయకులు సావిత్రి బాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, పౌరహక్కుల సంఘం నేత విజయభాస్కర్ రెడ్డి, బేడ బుడుగ జంగం జిల్లా అధ్యక్షుడు మారెప్ప, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పాల్గొన్నారు.

గట్టు: మహిళాభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే విశేషంగా కృషి చేశారని, ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని జెడ్పీటీసీ బాసు శ్యామల కోరారు. ఆదివారం మండల కేంద్రం, బల్గెరలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని తెలిపారు. మహిళలు చదువుకునేందుకు పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ నేత యేసురాజు, మాజీ సర్పంచ్ సామేలు, బాసు గోపాల్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న, జిల్లా కో కన్వీనర్ తూం డేవిడ్, స్వచ్ఛంద సంస్థ కార్యకర్త నర్సింహులు, ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద, ఎమ్మార్పీఎస్ నాయకులు గోపాల్, మోహానా, బుడ్డన్న, సల్కాపురం నవీన్ పాల్గొన్నారు.

మల్దకల్: మండలంలోని బిజ్వారంలో సావిత్రి బాయి పూలే వర్ధంతిని కాంగ్రెస్ మండల నాయకులు శ్రీనివాసరెడ్డి, తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజ్వారం, మల్దకల్, తాటికుంట, కుర్తిరావులచెర్వు గ్రామాల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసగౌడు, రాముడు, వెంకటేష్, తిమ్మన్న, యువకులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సావిత్రి బాయి వర్ధంతిని సీఐటీయూ, సీపీఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ స్త్రీల విద్య అభివృద్ధి హక్కుల కోసం కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణిగా చిరస్థాయిగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా నాయకులు మద్దిలేటి, హమాలీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, గోకారి, రాంబాబు, శ్రీనివాసులు, నాగన్న, రాముడు, పెద్దయ్య, నాగరాజు, గోవిందు, మధుశేఖర్ పాల్గొన్నారు.



అయిజలో..



బల్గెరలో..



ఉండవెల్లిలో..

రవన్నది క్రియాశీల పాత్ర



గద్వాల అర్బన్: భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటాల్లో కామ్రేడ్ రవన్న క్రియాశీలకంగా పాల్గొన్నారని ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి జమ్మిచేడు కార్తీక్ అన్నారు. కామ్రేడ్ రవన్న వర్ధంతిని పురస్కరించుకోని ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో రవన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జమ్మిచేడు కార్తీక్ మాట్లాడారు. కామ్రేడ్ రవన్న సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కేంద్ర కమిటీ సభ్యుడు, ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యదర్శి ఉంటూ పీడిత ప్రజల నాయకుడిగా పేరు సాధించారని, బలమైన ప్రతిఘటనోద్యమాలను నిర్మించడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, శేషన్న, అంజి, సాంబ ఉన్నారు.

శివరాత్రి విశిష్టతపై అవగాహన



శాంతినగర్: శివరాత్రి విష్టతపై ఆదివారం వడ్డేపల్లి మండలంలోని బుడమొర్సులో అవగాహన కల్పించారు. త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడారు. శివరాత్రి జాగరణ అంటే మాయపట్ల జాగృతి కలిగి జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవజ్ఞానం తెలియజేయడమన్నారు. కార్యక్రమంలో సభ్యులు ఈరన్న, వెంకటేష్, రామచంద్ర, జయమ్మ, నరసమ్మ, పద్మమ్మ, జమ్ములమ్మలు పాల్గొన్నారు.

లోపించిన పారిశుద్ధ్యం



అయిజ: మండలంలోని తూకుంటలో సీసీరోడ్లు, డ్రెయినేజీలు నిర్మించకపోవడంతో పారిశుద్ధ్యం లోపించింది. గృహాలనుంచి వచ్చే మురుగు ప్రధాన రోడ్డుపై నిలవడంతో ప్రజలు అనేక ఇబ్బందు లు పడుతున్నారు. వాహనాలు రోడ్డుపై వెళ్లేటప్పు డు మురుగు ప్రజలపై పడడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. మురుగు వల్ల దుర్వాసన వస్తోంది. దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలని కోరుతున్నారు.

ఆలయాల్లో అమావాస్య పూజలు

ధరూరు: మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో ఆదివారం అమావాస్య పూజలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంతో పాటు మండలంలోని పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి, కోతుల గిద్ద అరణేశ్వరస్వామి, అల్వలపాడులోని తెలుగోనిపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధరూరులో సీతారాములు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ఆలయాల వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు.

ఉండవెల్లి: మండలంలోని డీ బూడిదపాడు ఆలయంలో అమవాస్య పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసి, సీతారాముల విగ్రహాలను ఆలయం చుట్టు పల్లకీసేవలో ఊరేగించారు. అనంతరం లింగస్వాయిలో అన్నదానం ఏర్పాటు చేశారు.

మానవపాడు: మండలంలోని ఆలయాల్లో ఆకుపూజ, మంగళహారతి నిర్వహించారు. మానవపాడు, చెన్నిపాడు, అమరవాయి, నారాయణపురం, కలుకుంట్ల, మద్దూరు, పెద్దఆముదాలపాడు గ్రామాలలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అమరవాయిలో లక్ష్మీదేవమ్మ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

మల్దకల్: మండలంలోని అమరవాయి, బిజ్వారంలో శనివారం రాత్రి నిర్వహించిన రథోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శివపార్వతుల ఉత్సవమూర్తులను రథంపై ఊరేగించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాత్రి 11 గంటలకు ప్రారంభమైన రథోత్సవం దశమికట్ట వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి తిరిగి దేవాలయానికి చేర్చారు. కార్యక్రమంలో మండల నాయకులు, శ్రీనివాసరెడ్డి, తిమ్మారెడ్డి, ఆలయ నిర్వహకులు, యువకులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి: మండలంలోని వెంకటాపురం లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. అమావాస్య సందర్భంగా ఆలయం వద్ద స్వామి వారి రథోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.



ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



డి.బూడిదపాడులో పుష్పలంకరణ..



కోతులగిద్ద అరణ్ణేశ్వరస్వామి వద్ద అన్నదానం



బిజ్వారంలో శివపార్వతుల రథోత్సవం



వెంకటాపురం లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉత్సవ మూర్తులను ఊరేగిస్తున్న భక్తులు

యువతకు సహకారం అందిస్తాం



మానవపాడులో యువతతో ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజయుడు

మానవపాడు: యువతకు ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని, యువతకు క్రీడలు మానసిక, శరీరక ధృడత్వాన్ని ఇస్తాయని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంను పరిశీలించారు. వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులతో ముచ్చటించారు. వాలీబాల్ స్థలానికి యువతకు సహకారం అందిస్తామన్నారు. అంతకుముందు మాజీ ఎంపీటీసీ అయ్యన్న అనారోగ్యానికి గురికావడంతో ఆయనను ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజేయుడు పరామర్శించారు. వారి వెంట దామోదర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, రఘురెడ్డి, సాయిబాబ, రమేష్, సాదిక్, వెంకటేష్, శ్రీను, సురేష్, నరేష్, శేఖర్, సిరాజ్ పాల్గొన్నారు.

'అపూర్వ' కలయిక



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

గద్వాల అర్బన్: 20ఏళ్ల అనంతరం కలిసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. 2003–2004 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సమావేశమై సరదగా గడిపారు. గురువులతో అప్పటి తమ అనుభూతులను మిత్రులంతా నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులు రాఘవ చార్యులు, జహిరుద్దీన్, బీఎస్ రవి, మధుసూదన్ బాబు, రవికుమార్, వెంకటమ్మ, మేఘమాల, సరళిదేవిలను శాలువాలతో సన్మానించి మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ కష్టపడి లక్ష్యాలకు అనుగుణంగా ముందు కెళ్లాలని సూచించారు.

జ్యోతిష్య శిరోమణి అవార్డుతో సత్కారం

కొత్తకోట రూరల్: శ్రీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ ఎస్ఎస్ లైవ్ ఆస్ట్రో వారు హైదరాబాద్‌లో ఆదివారం ని ర్వహించిన జ్యోతిష్య సెమినార్ సదస్సులో రాయిణిపేట గ్రామానికి చెందిన వేణుగోపాల్‌రావు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జ్యోతిష్య శిరోమణి అవార్డుకు ఎంపిక య్యారు. ఈ అరుదైన సత్కారం వనపర్తి జిల్లా జ్యోతిష్కులకు రావటం గర్వించదగిన విషయమని హర్షం వ్యక్తం చేశారు